www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -95 శుక్రవారం 4 జులై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# ఫ్యూచర్ సిటీ దేశానికి ఫ్యూచర్

- అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్ నగరం
- ప్రపంచ నగరాలతోనే తమ పోటీ ఉంటుంది
- డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ




## మలబార్ గోల్డ్ తయారీ యూనిట్ ప్రారంభంలో సిఎం రేవంత్

**రంగారెడ్డి,జులై3 ప్రజావినికిడి:** హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహే శ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయ డం సంతోషంగా ఉందన్నారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించ బోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నా మన్నారు. మహేశ్వరం లో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతు న్నామని పేర్కొన్నారు. ప్రభుత్వా లు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరి స్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై మిగతావి 2లో

# ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

- రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టిపు వాణిజ్యం
- ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు...పార్లమెంటులో ప్రసంగం
- భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ప్రకటన
- ఆశ్చర్య పోయిన పార్లమెంట్ సభ్యులు

**న్యూఢిల్లీ, ప్రజావినికిడి,** భరాత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్- ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ ద్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ



డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని.. మిగతావి 2లో

# హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్

- ఎయిర్‌పోర్టులో ఖర్గేకు స్వాగతం పలికిన రేవంత్ తదితరులు



**హైదరాబాద్, ప్రజావినికిడి,**తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హోటల్‌కు ఖర్గే చేరుకున్నారు. అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్ మెంట్ ఇచ్చారు. కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హోటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూని వర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖర్గేతో భేటీ కానున్నారు. శు క్రవారం నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో మిగతావి 2లో



## 5న బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు

**హైదరాబాద్, ప్రజావినికిడి,** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రరావు శనివారం మిగతావి 2లో

## అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్

- చికిత్స కోసం యశోదాలో చేరిక

# పదేళ్లపాటు బిసిలు యాదికి లేరా..?

- ఎమ్మెల్సీ కవితకు మహేశ్ గౌడ్ చురకలు



**హైదరాబాద్, ప్రజావినికిడి,**ఎమ్మెల్సి కవిత ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు లేఖ రాసింది బిఆర్ఎస్ నేతగానా? జాగృతి నాయకురాలి గానా? అని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల కోసం కవిత ఉద్యమం ఎక్కడ చేసిందని అన్నారు. పదేళ్ల పాటు బిసిలు గుర్తుకు రాలేదా అంటూ కవితకు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బిసి బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోందని విమర్శించారు. కవిత ఇప్పటిదాకా బిసిల కోసం ఒక్క మాట మాట్లాడిం దా? అని అన్నారు. రాజకీయ శూన్యంలో ఉన్న కవిత ఉనికి కోసమే మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. పదేండ్లు బిసిలకు మాజీ సిఎం కెసిఆర్ ఏం చేశారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల రిజర్వేషన్లు తగ్గించింది కెసిఆర్ కాదా? అని నిలదీశారు. కాంగ్రెస్ లో కోవర్టులున్నారన్న ఎమ్మెల్యే అనిరుధ్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనిరుధ్ వ్యాఖ్యలపై మిగతావి 2లో

# బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం

- ప్రధాని మోడీతో అఖిలపక్షం కోసం బిజెపి రావాలి
- రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ బిసి నేతలు ఒత్తిడి తేవాలి
- 17న రైల్ రోకోకు అన్ని పార్టీలు ముందుకు రావాలి
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్



**హైదరాబాద్, ప్రజావినికిడి,** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకుని వెళ్లాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోమారు డిమాండ్ చేశారు. దీనిపై తేల్చకుండా స్థానిక ఎన్నికలను నిర్వహించ రాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న సీఎం ఇంకా తీసుకెళ్లలేదని విమర్శించారు. 8 లోపు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీలు లేదని విమర్శించారు. రైల్ రోకోకు మద్దతు కోరుతూ బిఆర్ఎస్ సహా అన్ని పార్టీలకు లేఖ రాస్తామని చెప్పారు. గోదావరి- బనకచర్ల విష యంలో ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తోందని, మిగతావి 2లో



# గ్రూప్ వన్‌లో అవకతవకలపై పిటిషన్లు

ఎలాంటి అవకతవకలు లేవన్న టీజీపీఎస్సీ వాదనలు విని విచారాణను నేటికి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్, ప్రజావినికిడి,** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పిటిషన్లపై విచారణను హైకోర్టు శుక్రవా రానికి వాయిదా వేసింది. తెలుగు మీడియం మిగతావి 2లో

# పైరసీపై కఠిన చర్యలు

- ఎఫ్.డి.సీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు
- సినిమా ఇండస్టీ సమస్యల పరిష్కారానికి కృషి: ఎఫ్.డి.సి ఛైర్మన్ దిల్ రాజు



**హైదరాబాద్, ప్రజావినికిడి,** సినీ పరిశ్రమలో పైరసీని అరికట్టెందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, ఇందుకోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు తెలిపారు. గురువారం ఎఫ్‌డీసీ ఎండీ సిహెచ్ ప్రియాంకతో కలిసి సమాచార శాఖ ఎఫ్‌డీసీ బోర్డు రూమ్ లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఉప ముఖ్యమంత్రితో పలు కీలక మిగతావి 2లో

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్

(మొదటి పేజీ తరువాయి)

భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

# 5న బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్నారు. శనివారం నాడు అసెంబ్లీకి ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించి.. ఉదయం 10 గంటలకు బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. అనంతరం చార్మినార్ దగ్గర ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారని కమలం పార్టీ వర్గాలు తెలిపాయి. ఇటీవల తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. బీజేపీ హైకమాండ్ ఆదేశాల మేరకే రామచంద్రరావును పార్టీ చీఫ్ గా ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. కానీ, రామచంద్రరావు ఎంపికపై అసంతృప్తి వ్యక్తం చేసిన గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ నామినేషన్ వేయడానికి ప్రయత్నించినప్పటికీ కౌన్సిల్ సభ్యుల బలం లేకపోవడంతో ఆయన నామినేషన్ తీసుకోలేదు. దీంతో అసంతృప్తితో ఉన్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. అలాగే, అధ్యక్ష రేసులో ఉన్న ఎంపీ ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్‌లు కమలం పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు రామచంద్రారావుకు మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. దీంతో కిషన్ రెడ్డి స్థానంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎన్నికయ్యారు. ఆయన శనివారం నాడు పదవీ బాధ్యతలు చేపట్టబోతున్నారు.

# పదేళ్లపాటు బిసిలు యాదికి లేరా..?

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రంగా పరిగణి స్తున్నామని, పార్టీ నేతలు మాట్లాడేటప్పుడు చూసుకుని మాట్లాడాలని సూచించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడితే ఎలా? అని మండిపడ్డారు. క్రమశిక్షణ విషయంలో రాజీపడేది లేదని, బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

# రోశయ్యకు అరుదైన గౌరవం

● ఆయన జయంతి వేడుకలనుఅధికారికంగా నిర్వహిస్తున్నాం ● 16సార్లు బడ్జెట్ సమర్పించిన ఘనత రోశయ్యదే జయంతి ● సందేశంలో సిఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ప్రజావినికిడి,** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఆయన్ను స్మరించుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రె స్ ప్రభుత్వంలో 16సార్లు ఆర్థిక శాఖ మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దక్కించుకున్నారని కొనియాడారు. రోశయ్య జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని తమ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. తమ ప్రభుత్వం అరుదైన గౌరవం ఆయనకు కల్పించిందని సిఎం పేర్కొన్నారు. రోశయ్య సుమారు 50 ఏళ్లు రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నా వివాదరహితుడిగా పేరు పొందారని సిఎం అన్నారు. సమైక్య ఎపికి ముఖ్యమంత్రిగా రాజీనామా చేసిన తర్వాత తమిళనాడు గవర్నర్‌గా కూడా ఆయన సేవలందించారని ఆయన తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఎస్‌ఐ మృతి



**సిద్దిపేట, ప్రజావినికిడి,** సిద్దిపేట జిల్లాలోని చేర్యాల గేటు వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఫిల్మ్‌నగర్ ఎస్‌ఐ రాజేశ్వర్ మృతి చెందాడు. అర్ధరాత్రి లారీ, కారు ఢీకొన్న ప్రమాదంలో ఫిల్మ్‌నగర్ ఎస్సై రాజేశ్వర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం ఆయన్ను ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద బందోబస్తు ముగించుకొని వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఎస్సై రాజేశ్వర్ స్వస్థలం సంగా రెడ్డిలోని చాణక్యపురి కాలనీ. వారం రోజుల క్రితమే హైదరా బాద్‌లోని ఫిల్మ్‌నగర్ పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. రాజేశ్వర్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. 1990లో ఆయన పోలీసు శాఖలో ఉద్యోగంలో చేరారు. ఈ ఘటనతో స్థానిక పోలీసులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# ఫ్యూచర్ సిటీ దేశానికి ఫ్యూచర్

(మొదటి పేజీ తరువాయి)

నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయని చెప్పారు. మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిం చారు. 'పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. హైదరాబాద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదు.. ప్రపంచ నగరాలతోనే పోటీ. రానున్న వందేళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించుకున్నాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్సల్టెంట్స్ పనిచేస్తున్నాయి. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నాంఅని సీఎం తెలిపారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడు తూ తెలంగాణలో తయారీ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉందని.. 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిం దని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు 4,200 దరఖాస్తులు వచ్చాయన్నారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తు లను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామన్నారు.

# ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)

ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించి నట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్-ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరుగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు. అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శుభాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. బుధవారం సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు. భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్రాలను పరిపాలించే 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయని మోదీ చెప్పారు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని అన్నారు.'ఇవాళ మన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, ఘనా బిడ్డ డాక్టర్ క్వామే న్క్రుమాకు నివాళులర్పించే గౌరవం నాకు లభించిందని' అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశిష్ట రాజనీతి, ప్రభావవంతమైన ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రామణి మహామా చేతుల మీదుగా ఘనా జాతీయ గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' పురస్కారాన్ని అందుకున్నారు. 1.4 బిలియన్ల భారతీయుల తరపున ఈ అవార్డును స్వీకరిస్తున్నానని చెప్పిన మోదీ.. ఈ గౌరవాన్ని భారతదేశ యువత ఆకాంక్షలు, సాంస్కృతిక, సంప్రదా యాలు, వైవిధ్యం, ఇంకా ఘనా - భారత్ మధ్య చారిత్రక సంబంధాలకు అంకితం చేశారు. ఈ గౌరవాన్ని అందించినందుకు ఘనా ప్రజలకు, ప్రభుత్వానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ దేశంలో పర్యటించడం తనకు లభించిన గౌరవమని హర్షం వ్యక్తంచేశారు. ఘనా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతోందని కొనియాడారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఏర్పడిన ప్రపంచక్రమం వేగంగా మారుతోంది. సాంకేతికతలో విప్లవం, గ్లోబల్‌సౌత్‌లో ఎదుగుదల ఆ మార్పునకు దోహదం చేస్తున్నాయి. గ్లోబల్‌సౌత్ గళం వినిపించకుండా ఆ పురోగతి సాధ్యంకాదు అన్నారు. 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని మా ప్రజలు సంకల్పంతో ఉన్నారు. బలమైన భారత్.. సుస్థిరమైన ప్రపంచానికి దోహదం చేస్తుంది. ఆఫ్రికా అభివృద్ధి దిశగా చేసే ప్రయాణంలో మా సహాయాన్ని అందిస్తాం. మన దేశాల పురోగతికి పరస్పరం సహకరించు కుందామని మోదీ పిలుపునిచ్చారు. జీ20కి భారత్ సారథ్యం వహిస్తోన్న తరుణంలోనే ఆ గ్రూప్‌లో ఆఫ్రికా యూనియన్ శాశ్వత సభ్యత్వం పొందడం ఆనందకరమని వ్యాఖ్యానించారు. ఈ పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య పరిశోధన, అభివృద్ధి, ఔషధ తదితర రంగాలకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. గత మూడు దశాబ్దాల్లో భారత ప్రధాని ఒకరు ఘనాను సందర్శించడం ఇదే ప్రథమం.

# అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్

● చికిత్స కోసం యశోదాలో చేరిక




**హైదరాబాద్, ప్రజావినికిడి,** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో గురువారం ఆయన సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. గత కొద్ది రోజులుగా కెసిఆర్ సీజనల్ జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం. అయితే గురువారం ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి నగరంలో నందినగర్‌లోని తన నివాసానికి కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. గత వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు జర్వం ఆయన్ని ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది. జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సైతం ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. ఆ సమయంలో కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్ కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఆయనకు జ్వరం తీవ్రం కావడంతో ఆస్పత్రికి తీసుకుని వచ్చారు. కెసిఆర్ వెంట భార్య శోభారాణి, కెటిఆర్,హరీష్ రావు, మాజీ ఎంపి సంతోష్ కుమార్ ఉన్నారు.

# బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం

(మొదటి పేజీ తరువాయి)

ఎపి సిఎం చంద్రబాబు నాయుడును ఒక్క మాట కూడా అనలేడంలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీ బిల్లు విషయంపై బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకి లేఖ రాస్తున్నామని చెప్పారు. ఈ నెల 17న బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం జాగృతి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైల్ రోకో విజయంతం చేయాలన్నారు. రైల్ రోకోకు సంబంధించిన పోస్టర్‌ను హైరదాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైల్ రోకో కార్యక్రమానికి వివిధ పార్టీల మద్దతు కూడగట్టామన్నారు. బీసీ బిల్లుపై బీజేపీ చొరవ తీసుకోవాలని, ఈ విషయమై ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుకు లేఖ రాశామని చెప్పారు. ఆయన చొరవ తీసుకోని బీజేపీ అధ్యక్ష హోదాలో తొలి విజయం నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నారని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ బీసీల కోసం పార్లమెంట్‌లో ఎన్నడూ మాట్లాడలేదని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా బీజేపీపై ఖర్గే ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పాత లెక్కలే చెబుతున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణన వివరాలు బయట పెట్టాలన్నారు. జూలై 17న రైల్ రోకో నిర్వహించి తెలంగాణ నుంచి ఢిల్లీ వెళ్లే ప్రతి రైలును ఆపుతామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించేందుకు బీజేపీపై ఒత్తిడి తెస్తామని వెల్లడించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి కనబరుస్తున్నదని విమర్శించారు. ఏపీ సీఎంను ఒక్క మాట కూడా అనలేదని ధ్వజమెత్తారు. కొందరి కాంట్రాక్టుల కోసమే బనకచర్ల ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని చెప్పారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బనకచర్లను ఆపాలని గట్టిగా కొట్లాడాలని చెప్పారు.

# గ్రూప్ వన్‌లో అవకతవకలపై పిటిషన్లు

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులకు సరైన మార్కులు వేయలేదని పలువురు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి తేడా లేదన్నారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించినట్లు చెప్పారు. కోఠిలోని ఓ కేంద్రంలో పరీక్ష రాసిన వారే ఎక్కువ మంది ఎంపికయ్యారనేది అవాస్తవం. అక్కడ ఉన్న రెండు కేంద్రాలలో 1500 మంది అభ్యర్థులు మెయిన్స్ రాశారు. మిగతా పరీక్షా కేంద్రాల్లో రాసిన వాళ్లలో అంతకంటే ఎక్కువ మందే ఎంపికయ్యారు. కోఠిలోని రెండు కేంద్రాలను కేవలం మహిళలకు కేటాయించడంతో సౌకర్యాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాం. ఉద్యోగానికి ఎంపిక కాని అభ్యర్థులు ఏవేవో అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారు. వారు చేస్తోన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవు. కేవలం అపోహలు మాత్రమేనని వాదించారు. గ్రూప్ 1కు ఎంపికైన తెలుగు మీడియం అభ్యర్థులు 9.95 శాతం, ఆంగ్ల మాధ్యమం అభ్యర్థులు 89.88 శాతం, ఉర్దూ మాధ్య మంలో 0.1 శాతంగా ఉన్నారు. ఏపీలో రెండేళ్ల క్రితం నిర్వహించిన ఏపీపీఎస్సీ పరీక్షల్లోనూ ఆంగ్ల మాధ్యమ అభ్యర్థులే ఎక్కువగా ఉన్నారు. టీజీపీఎస్సీకి తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మాధ్యమ అభ్యర్థుల పట్ల ఎలాంటి వివక్ష లేదు. అందరికీ నిపుణులు ఎంపిక చేసిన అంశాల ఆధారంగా మార్కులు వేశా రని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఎవాల్యుయేటర్‌కు ఏమైనా మార్గదర్శకాలు న్నాయా అని ప్రశ్నించింది. టీజీపీఎస్సీ నుంచి వివరాలు తీసుకొని సీల్డ్ కవర్‌లో సమర్పిస్తామని నిరంజన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. దీంతో విచారణను ఉన్నత న్యాయస్థానం నేటికి వాయిదా వేసింది.

# పైరసీపై కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాలు నిర్వహించామని, సినిమా ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. అవసరమైతే నూతన నిబంధనల రూపకల్పన కూడా చేస్తామని అయన వెల్లడించారు. ఎఫ్‌డీసీ నోడల్ ఏజెన్సీగా , ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సైబర్ సెల్, పోలీస్ శాఖల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, సినిమా షూటింగ్‌లకు ఆ÷-లనైన్ అనుమతుల ప్రొసెస్‌తో పాటు వీడియో పైరసీ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని దిల్ రాజు పేర్కొన్నారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందరం కలిసి ఈ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఫ్‌డీసీ ఎండీ సిహెచ్. ప్రియాంక మాట్లాడుతూ సినిమా జర్నలిస్టుల అక్రిడిటేషన్ అంశంపై సమీక్ష జరిపి, సాధ్యసాధ్యాలపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇండస్ట్రీ సమస్యలపై ఎవరైనా తమ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తప్పకుండ తాము కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

# అసమర్థ పాలన వల్లే రాష్ట్రంలో యూరియా కొరత:ఎంపి డికె అరుణ



**హైదరాబాద్, ప్రజావినికిడి,** రాష్ట్రంలో యూరియా కొరతపై రైతుల్లో అపోహలు కలిగించేలా కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ నేతలు కేంద్రాన్ని టార్గెట్ చేస్తూ చేస్తున్న అసత్య ప్రచారాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోందని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థ పాలన వల్లే ఏర్పడిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఎక్కడా ఎరువుల కొరత లేకపోయినా, ఒక్క తెలంగాణలో మాత్రమే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం దారుణమన్నారు. సరఫరా, నిల్వల ప్రణాళికలో వైఫల్యం వల్లే రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కారు సరఫరా, నిల్వల ప్రణాళికపై వైఫల్యం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఎరువుల విషయంలో రాష్ట్ర రైతులు ఎలాంటి అపోహాలో పడొద్దని, ఈ రబీ సీజన్‌కు రాష్ట్రానికి అవసరమైన యూరియాను కంటే ఎక్కువగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సరఫరా చేసిందన్నారు.రాష్ట్రానికి అవసరం 9.5 లక్షల మెట్రిక్ టన్నులైతే కేంద్రం 12.02 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా పంపిందని గుర్తు చేశారు. ఇదే కాకుండా డీఏపీ, ఎన్‌పికెఎస్ వంటి అన్ని ఎరువులూ రాష్ట్ర అవసరానికి మించి పంపించా మన్నారు. డీఏపీ కోసం 1.47 లక్షల టన్నులు అవసరం ఉండగా, 1.72 లక్షల టన్నులు పంపించడమే దీనికి ఉదాహరణ అని అన్నారు. కేంద్రం ఎప్పటికప్పుడు రాష్ట్ర అవసరాలను అంచనా వేసి అధికంగా సరఫరా చేస్తోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పంపిణీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మార్క్‌ఫెడ్ దివాళా తీసిందని చెబుతూ ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలను రైతులపై మోపడం, కొన్ని కోఆపరేటివ్ సంఘాల్లో ఎరువులు నిల్వ వేసి బ్లాక్ మార్కెట్‌కు తిప్పడంపై ఆరోపణలు రావడం ఈ పరిస్థితికి నిదర్శనం. అసలు సమస్య రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం. కానీ దాన్ని కప్పిపుచ్చుకు నేందుకు కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేయడం అనైతిక చర్యగా ఆమె అభివర్ణించారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుని సన్మానించిన..

## బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావుని ఆయన నివాసంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి బోకె ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాజ్ భూపాల్ గౌడ్.అందే బాబయ్య మాట్లాడుతూ, “రాష్ట్రంలో బీజేపీకి విశాల భవిష్యత్ ఉంది. రామచందర్ రావు గారి నేతృత్వంలో పార్టీ మరింత శక్తివంతంగా ఎదుగుతుంది.పార్టీ పట్ల ఆయన అంకితభావం,



కార్యశీలత కార్యకర్తలకు ప్రేరణగా నిలుస్తుంది” అని పేర్కొన్నారు.ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు హరిభూషణ్ పటేల్,బోయ కురుమయ్య, పసుపుల ప్రశాంత్, రఘురాములు గౌడ్, మోటీ శ్రీను,జమ్ముల



నర్సింహ,పద్మ కృష్ణయ్య,గట్టోజు విజయ్ శంకర్ రెడ్డి, రవి నాయక్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు కూడా రామచందర్ రావు ని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సమక్షంలో ఘనంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు,తారా సింగ్ జన్మదిన వేడుకలు...





**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 - జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు,125 - గాజుల రామారం డివిజన్ లెనిన్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ తారా సింగ్ తమ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ,నేడు పుట్టినరోజులు వేడుకలు జరుపుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, తారా సింగ్ లకు నా శుభాశీస్సులు,రానున్న రోజుల్లో ఆయురారోగ్యాలతో ప్రజా సేవ చేస్తూ మరింత మంచి పేరుప్రఖ్యాతలు సాధిస్తూ పార్టీ అభివృద్ధికై పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, తెలంగాణ సాయి,కాలే నగేష్,ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్,ఆటో బలరాం,కాలే గణేష్, శ్రీనివాస్,శేఖర్,విజయ్ హరీష్, ఇందిరా రెడ్డి,అరుణా రెడ్డి, శివా నాయక్, ప్రసాద్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్షుల వారి ఆత్మీయ ఆలింగనం..

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు కు శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి..



**ప్రజావినికిడి,(షాద్ నగర్)**బీబిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా రాంచందర్ రావు ని తార్నాకలో వారి స్వగృహం లో కలిసి షాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాంచందర్ రావు విష్ణువర్ధన్ రెడ్డి ని ఆత్మీయ ఆలింగనం చేసుకొని పలకరించడం జరిగింది.విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు బిజెపి సీనియర్ నాయకులు విజయ్ బాస్కర్,ఇస్నాతి శ్రీనివాస్,మోహన్ సింగ్,పసుల నర్సింహా యాదవ్,చేగు సుధాకర్ అప్ప,బల్వంత్ రెడ్డి, మల్ రెడ్డి మహేందర్ రెడ్డి, కొత్తూరు,చౌదరి గూడ మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి,ఏదిర రాజు,శ్యామ్ సుందర్ రెడ్డి,రంగన్న గౌడ్, కరెడ్ల నరేందర్ రెడ్డి, బోయ అశోక్,కుమ్మరి మహేష్,అనిల్ కుమార్ గౌడ్,సుదీర్ పటేల్,గణేష్ నాయక్, భక్త వత్సల్,చౌడం శ్రీనివాస్,రాజు నాయక్, తదితరులు ఉన్నారు..

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి..



ప్రజావినికిడి,(పరిగి):బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా రాంచందర్ ని తార్నాకలో ని వారి స్వగృహం లో కలిసి షాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కరణం ప్రహ్లాద్ రావు,బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య,జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు,బిజెపి పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ,పరిగి పట్టణ బాలకృష్ణ రెడ్డి, చౌడపూర్ మండల్ అధ్యక్షులు శ్రీనివాస్,మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు నరసింహ,కుల్కచర్ల మండల మండల అధ్యక్షులు గుండాల వెంకటయ్య,గండీడ్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,పరిగి మండల అధ్యక్షురాలు శ్రీమతి అనసూయ శ్యాంసుందర్, కుల్కచర్ల మండల ప్రధాన కార్యదర్శి నరేష్,తదితరులు పాల్గొనడం జరిగింది.

# రూ. 3.50 కోట్ల సీసీ రోడ్డు పనుల శంకుస్థాపనకు అందరూ హాజరుకండి..

## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
## 6వ వార్డు మాజీ కౌన్సిలర్ లతా శ్రీశైలంగౌడ్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**అభివృద్ధి పనుల్లో భాగంగా శుక్రవారం ఉదయం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో మూడు కోట్ల పైచిలుకు నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ లతా శ్రీశైలం గౌడ్ దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై భూమి పూజలో పాల్గొంటారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆరోవార్డు లోని ప్రజలతోపాటు పట్టణంలోని నాయకులు అధికారులు హాజరు కావాలని కోరారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ని సన్మానించిన..

# రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి సెక్రెటరీ కేసిరెడ్డి పద్మా రెడ్డి..



ప్రజావినికిడి,(నాగోల్):భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ని ఆయన నివాసంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి సెక్రెటరీ కేసిరెడ్డి పద్మా రెడ్డిమర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి బోకె ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పద్మా రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో బీజేపీకి విశాల భవిష్యత్ ఉంది.రామచందర్ రావు నేతృత్వంలో పార్టీ మరింత శక్తివంతంగా ఎదుగుతుంది.పార్టీ పట్ల ఆయన అంకితభావం, కార్యశీలత కార్యకర్తలకు ప్రేరణగా నిలుస్తుంది అని ఆమె పేర్కొన్నారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది :సుదీర్ రెడ్డి..



బాధిత తండ్రి రాము కి1,50,000 రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** చంపాపేట డివిజన్ పరిధిలోని చిలకలబస్తీకి చెందిన నిఖిత కీళ్ల నొప్పులకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,50,000(ఒక లక్ష యాబై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ, పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి..




**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**రంగారెడ్డి జిల్లా పరిధిలోని షాద్ నగర్ నియోజకవర్గం కన్హా శాంతి వనంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, సహచర మంత్రి సతీష్ చంద్ర దుబే ఆధ్వర్యంలో కోల్ మైనింగ్,హార్ట్ ఫుల్ నెస్ సంయుక్తంగా ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ,స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు దేశ వ్యాప్తంగా జరిగిన మైనింగ్ లలో కోల్ తోవ్వేసిన తర్వాత అలాగే వదిలేసిన 143 మైనింగ్ ప్రాంతాలను అభివృద్ధి పరిచే దిశగా ప్రభుత్వం యోచిస్తుందన్నారు. దీనిపై ఉన్నతదికారులతో కమిటీని ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి పర్యావరణ పరిరక్షణ తో పాటు,టూరిజం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం హార్ట్ ఫుల్ నెస్ వారి నుండి ఈ ఒప్పందాన్ని కుదుర్చుకుందని కిషన్ రెడ్డి తెలిపారు.మైనింగ్ ప్రాంతాలలో అభివృద్ధి తో పాటు అక్కడ నివసించే ప్రజలకు రైతులకు అవసరమయ్యే దిశగా సైంటిఫిక్ గా భూమి సారాన్ని పెంచే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పర్యావరణం పై ఆసక్తి ప్రజల్లోనే కాకుండా, వివిధ ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యం కూడా ఉండాలన్నారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అన్నారు. హార్ట్ ఫుల్ నెస్ కమిటీ మెంబర్ సంజయ్ సైగల్ మాట్లాడుతూ, దేశంలో వివిధ ప్రాంతాల్లో పర్యావరణం పట్ల శ్రద్ధతో కృత్రిమ అడవులను సృష్టించామన్నారు. గతంలో ప్రధాని కన్హా శాంతి వనంలో సందర్శించినప్పుడు కృత్రిమ అడవిని తయారుచేసిన వారిని అభినందించారని, ఇక్కడే కాకుండా కోల్ మైనింగ్ ప్రాంతాల్లో ఈ దిశగా ప్రయత్నాలు చేయమని సూచించారన్నారు. వారి సూచన మేరకే నేడు ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నామన్నారు.కోల్ మైనింగ్ ప్రాంతాల్లో ఒకటిన్నర సంవత్సరాల లోపు పర్యావరణ అభివృద్ధి, భూసార అభివృద్ధి చేసి చూపుతామన్నారు.

# డా.కె.లక్ష్మణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## బీజేపీ నేత శ్రీ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..



ప్రజావినికిడి,(షాద్ నగర్) :బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు,లోకసభ సభ్యులు డా.కె.లక్ష్మణ్ ని ఆయన నివాసంలో కలుసుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి.ఈ సందర్భంగా లక్ష్మణ్ దేశ ప్రజల కోసం చేస్తున్న సేవలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అందాలని,ఆయుష్షు ఆరోగ్యం భగవంతుడు అందించాలని శ్రీవర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## ఉద్యమకారులను విస్మరించిన
# నాటి కెసిఆర్ ప్రభుత్వం



**ప్రజావినికిడి,(ముషీరాబాద్):జులై 03,** ఉద్యమకారులతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో మాజీ సీఎం కెసిఆర్ ఉద్యమకారులను విస్మరించారని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. 300 మంది ఉద్యమకారులకు న్యాయం చేసి కెసిఆర్ చేతులు దులుపుకున్నారని విమర్శించారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉద్యమకారుల సమన్వయ కమిటీ సమావేశం జస్టిస్ చంద్రకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులు దీనస్థితిలో ఉన్నారని వారికి మార్గం చూపించాల్సిన అవసరం ఉందన్నారు. తెగించి కొట్లాడటానికి రోడ్డుమీదికి వచ్చి ఆస్తులు ప్రాణాలు పోగొట్టుకొని కేసులు ఉన్న ఉద్యమకారులను మొదటగా గుర్తించాలని సూచించారు.ఉద్యమ సమయంలో ఉన్న కేసులను ఎత్తివేయాలని కోరారు. నాకోసం మీకోసం కాకుండా ఉద్యమకారులంతా ఐక్యం అయి ముందుకు వస్తే సీఎం దగ్గరికి తీసుకెళ్లి ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ సమావేశంలో రుద్ర శంకర్,ప్రఫుల్ రామ్ రెడ్డి, మాంచాల వెంకటస్వామి, కుమారస్వామి, గోవర్ధన్,వశపాక నరసింహ,అంబు రాథోడ్,మోహన్ బైరాగి,ప్రసాద్,చాపర్తి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వారాహి అమ్మవారి ఆషాడ గుప్త నవరాత్రుల పూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధి గాజులరామారం డివిజన్ షిరిడి హిల్స్ లో శ్రీ శ్రీ హర్షిత్ మహారాజ్ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీవారాహి అమ్మవారి ఆషాడ గుప్త నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గడ్డమీద భరత్ కుమార్ పాలవలస రవి కుమార్ మురళీకృష్ణ సాయి రెడ్డి మధు శ్రీకాంత్ అనిల్ మంజునాథ్ షిరిడి హిల్స్ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ రమేష్ జనరల్ సెక్రెటరీ సత్య ప్రభాకర్ రావు ట్రెజరర్ బాలకిషన్ శ్రీనివాస్ రెడ్డి ఎస్.ఎస్.వి తదితర నాయకులు పాల్గొన్నారు.

## సురారం అంబేద్కర్ భవన్ లోదరువు అంజన్నను ఘనంగా సన్మానించిన దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ...
### - ప్రభుత్వానికి నిబద్ధుడనై పనిచేస్తా.. దరువు అంజన్న..





**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుడు,ప్రజా సేవకుడు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దరువు అంజన్న ను సాంస్కృతిక శాఖ సలహాదారునిగా నియమించడం పట్ల పలు ప్రజాసంఘాలు హర్షం వ్యక్తం చేశాయి,ఈ సందర్భంగా దరువు అంజన్నను శాలువాతో సత్కరించి ఆయన చేసిన సేవలను మునుముందు చేయబోయే సేవలను గుర్తు చేశారు.గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఉద్యమకారులను ప్రజా కళాకారులను గుర్తించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. సురారం అంబేద్కర్ భవన్ లో డా"బీఆర్ అంబేద్కర్,బాబు జగ్జివన్ రావు విగ్రహ ప్రాంగణంలో దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ చైర్మన్ డా"అవిజే జేమ్స్, డా" బుధాల అమర్ బాబు, కార్యదర్శి అనుమకొండ ప్రేమ్ కుమార్,అదేవిధంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బూరు రవి,కోశాధికారి మట్ట నర్సింహులు,భవన పరి రక్షణ కమిటీ చైర్మన్ కాటం దేవయ్య,ఆర్పీఐ ఇంచార్జ్ బాన్సువాడసాంబ,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన నూతనంగా
# ఎన్నికైన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం..




**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలివాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన
## భాజపా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి..

**కార్యకర్తను కూడా నాయకులను చేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ..**

**అంకితభావంతో పనిచేసే వారిని అందలమెక్కించే పార్టీ భారతీయ జనతా పార్టీ..**

**పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే వారిని గుర్తించే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన పివిఎన్ మాదవ్ ను తెలంగాణలో కలుసుకొని ఆయనను ప్రత్యేకంగా సన్మానించి, సత్కరించి తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.40 సంవత్సరాలుగా పార్టీ పట్ల విధేయత గా ఉంటూ, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ యువజన నాయకునిగా విద్యార్థి సంఘాల కోసం నిరంతరం పోరాటం జరిపి,ఎన్నో విద్యార్థుల సమస్యలను పరిష్కరించి, అనంతరం ఎమ్మెల్సీగా ఎన్నికై విద్యార్థుల శ్రేయస్సుకై నిరంతరం పోరాటం చేసిన పివిఎన్ మాధవ్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాజపా అధ్యక్ష పదవి ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తపరుస్తూ,ఆయన అడుగుజాడల్లో కార్యకర్తలు నిరంతరం శ్రమించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే బిజెపిని అగ్రగామిగా నిలబెట్టాలని, కార్యకర్తలు కూడా పార్టీ పట్ల విధేయతతో నిరంతరం కష్టపడి పార్టీ విజయానికి సహకరించే విధంగా తోడ్పడాలని తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,తమ తమ వ్యక్తిగత సిద్ధాంతాలకు చోటు లేకుండా,పార్టీ సిద్ధాంతాలు కొరకు పై పాటుపడి,పార్టీపై ప్రేమతో,పార్టీ పట్ల అంకితభావంతో, నిస్వార్థంగా సేవ చేయాలనుకునే వారికి, కార్యకర్తల నైనా సరే నాయకులు తీర్చిదిద్దగలిగే,పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసేవారిని అందరం ఎక్కించే దేశంలోని ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ,అందుకు నిదర్శనమే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా రామచంద్రరావును నియమించడం, ఆంధ్రప్రదేశ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా పివిఎన్ మాధవ్ ను నియమించడం అని అన్నారు.నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ఇంకా మాట్లాడుతూ, మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో తనతో సమకాలీకుడైన పివిఎన్ మాధవ్, మంచి పోరాట తత్వం గల మనిషిని,పార్టీ పట్ల విధేయత,పార్టీ సిద్ధాంతాల పట్ల అంకితభావం, ఎమ్మెల్సీగా పనిచేసి ఎన్నో యువజన సంఘాలకు మద్దతుగా నిలిచి తనకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పాటు చేసుకున్న జీవీఎన్ మాధవ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా నియమితులవడం సంతోషంగా ఉందని, తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన రామచంద్రరావు, ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన జీవీఎం మాధవ్ ఇద్దరి అండదండలతో రెండు తెలుగు రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ పటిష్టంగా తయారయ్యి,కార్యకర్తల అండదండలతో 2028 లో రాబోవు ఎన్నికలలో ఘనంగా విజయం సాధించాలని,ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతం కోసం పనిచేసినప్పుడే ఆ పార్టీ బలపడుతుందని, రెండు తెలుగు రాష్ట్రాల నూతన అధ్యక్షుల సహకారంతో పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు.ఇంకా ఆయన మాట్లాడుతూ, పివిఎన్ మాధవ్ తండ్రిగారైన చలపతిరావు సంఘంలో ఉంటూ, సంఘం కొరక ఎన్నో ఏళ్లు శ్రమించి,సంఘం అభివృద్ధికై పాటుపడ్డాడని, సంఘానికి ఆయన ఎన్నో సేవలు అందించారని ఈ సందర్భంగా నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి తెలిపారు. ఇంకా నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఉన్న అన్ని పార్టీలలో కార్యకర్తలు ఉన్నారని, కానీ కేవలం ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమే కార్యకర్తలను కూడా నాయకులుగా అందలమెక్కించే పార్టీ అని,పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే ప్రతి



వ్యక్తిని భారతీయ జనతా పార్టీ అక్కున చేర్చుకుంటుందని, సరైన సమయంలో సరైన పదవులు ఇచ్చి వారిని గౌరవిస్తుందని అదే భారతీయ జనతా పార్టీ ప్రత్యేకత అని అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ సమరభేరిని విజయవంతం చేయండి..

**షాద్ నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గంద్రాతి బాలరాజ్ గౌడ్.. షాద్ నగర్ లో కాంగ్రెస్ మీడియా సమావేశంలో వెల్లడి..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**సభకు సామాజిక న్యాయ సమరభేరిగా నామకరణం చేశామని షాద్ నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుంద్రాతి బాలరాజు గౌడ్ తెలిపారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్నయ్య,మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, సీనియర్ నాయకులు రఘునాయక్, మహమ్మద్ ఇబ్రహీం, జాంగారి రవి,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్న సమావేశంలో బాలరాజ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ గురువారం సాయంత్రం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే హైదరాబాద్‌కి వస్తున్నారని చెప్పారు. రేపు (శుక్రవారం) పీఏసీ సమావేశంలో ఖర్గే పాల్గొంటారని అన్నారు.శుక్రవారం సాయంత్రం ఎల్బీ స్టేడియంలో గ్రామ అధ్యక్షుల సమావేశాల్లో ఖర్గే పాల్గొంటారని చెప్పుకొచ్చారు.ఈ సమావేశంలో పలువురు గ్రామ, జిల్లా కమిటీల అధ్యక్షులకు



మాట్లాడే అవకాశం కల్పిస్తున్నారని తెలిపారు.ప్రతి నియోజకవర్గం నుంచి 500 మంది కాంగ్రెస్ నేతలు శుక్రవారం ఎల్బీ స్టేడియానికి వస్తారని బాలరాజు గౌడ్ వెల్లడించారు. (శుక్రవారం) ఉదయం 10:30కి గాంధీ భవన్‌లో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశం జరుగనుందనీ 12 గంటలకు పీసీసీ ఎగ్జిక్యూటివ్స్ సమావేశంలో ఖర్గే పాల్గొననున్నారనీ, రాష్ట్ర రాజకీయాలు, స్థానిక సంస్థల ఎన్నికలు,పార్టీ వ్యూహాలపై చర్చించనున్నారనీ అదేవిధంగా సాయంత్రం ఎల్బి స్టేడియంలో గ్రామ అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొననున్నారనీ ఈ కార్యక్రమానికి షాద్ నగర్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు పార్టీ బాధ్యులు మహిళా విభాగం నాయకురాలు తదితరులు పెద్ద ఎత్తున హాజరుకావాలని బాలరాజ్ గౌడ్ సందర్భంగా పిలుపునిచ్చారు.

# గవర్నర్.. ,వీళ్లకు సంస్కారం నేర్పండి..!

**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు.. తెలంగాణ గవర్నర్ కు "బక్కని" లేఖ**

**ఎమ్మెల్యేలు అనిరుద్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డిలపై ఆగ్రహం.. ప్రాంతీయ విభేదాలను రెచ్చగొడుతున్నారని వ్యాఖ్య**

**ఇది సమాజానికి మంచిది కాదని హితువు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఒకవైపు ప్రాంతీయ వివాదాలను రెచ్చగొడుతూ, మరోవైపు ముఖ్యమంత్రులను ఇష్టారాజ్యంగా తిడుతూ.. ఎమ్మెల్యేలు తమ స్థాయి మరిచి మాట్లాడుతున్నారని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆయన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కు లేఖ రాశారు.మహనీయుల పోరాటాలతో స్వతంత్రం లభించిన భారత దేశంలో తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత కొందరు ప్రాంతీయ విభేదాలను రెచ్చ విధంగా మాట్లాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అనేక కులాలు, మతాలతో, ప్రాంతాలతో కలిసి ఉన్న మన దేశంలో గౌరవ ఎమ్మెల్యే పదవుల్లో ఉన్నవారు ఇలా విచక్షణారహితంగా మాట్లాడటం సరికాదన్నారు.ఈనెల రెండవ తేదీన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి రాష్ట్రంలో కోవర్టులు ఉన్నారని,వారికి విద్యుత్ సదుపాయం తొలగించాలని,



తాగునీటి సదుపాయం ఆపాలని రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం దురదృష్టకరమని అన్నారు.మరో ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను నీచులు పాలిస్తున్నారు అంటూ మాట్లాడడం, మీడియా సంస్థలను, ప్రతినిధులను దుర్భాషలాడడం ఎక్కడి సంస్కారం అని ప్రశ్నించారు.ఆంధ్ర ప్రాంతం అంటూ మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు వారి తల్లులు,భార్యలు ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారేనని గుర్తుంచుకోవాలన్నారునిజాం పాలన తర్వాత స్వతంత్రం అవతరించాక పింగళి వెంకయ్య లాంటి మహనీయులు ప్రజా ప్రతినిధులు, అధికారులతో ప్రభుత్వం ఎలా ఉండాలో నేర్పించారని, కానీ చట్టాలను చేసే ప్రజాప్రతినిధులే ఇప్పుడు హద్దులు మీరి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.భారత రాజ్యాంగం అందించిన ప్రజాస్వామ్యాన్ని, చట్టాలను ప్రజాప్రతినిధులే దుర్వినియోగం చేయడం శోచనీయమన్నారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన విధానాలతో, ఎదుటివారిని గాయపరిచే విధంగా వ్యవహరిస్తున్న ప్రజా ప్రతినిధుల వ్యవహారంపై తగిన రీతిలో స్పందించాలని ఆయన గవర్నర్ ని కోరారు.

## ఎంప్యానల్ మెంట్,పెండింగ్ బిల్లుల గురించి
# కమిషనర్‌కు వినతి పత్రం అందజేత..



**ప్రజావినికిడి,(హైదరాబాద్): ప్రతినిధి జూలై 03,**
స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ ఎడిటర్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యల గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, దినపత్రికల ఎంప్యానల్ మెంట్ గ్రేడింగ్,పెండింగ్ బిల్లుల గురించి తెలుపడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మొహమ్మద్ నజీమ్,రమావత్ ధర్మానాయక్ వివిధ పత్రికల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బెడిసికొట్టిన పసికందు అమ్మకం వ్యవహారం
### డబ్బుల దగ్గర తేడా రావడంతో పోలీసులకు తల్లి ఫిర్యాదు

నిజామాబాద్, **ప్రజావినికిడి,**నవ మాసాలు మోసి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన ఓ తల్లి ఆ పసి కందును అమ్మకానికి పెట్టింది. పురిటి నొప్పుల బాధ తగ్గక ముందే ఆ పసి కందును తన పొత్తిళ్లు దూరం చేసింది. కానీ బేరం బెడిసి కొట్టడంతో కన్న తల్లి ఎదురు తిరిగింది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సాక్షిగా సాగిన పసికందు అమ్మకం గుట్టును రట్టు చేసింది. తల్లి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు కొద్ది గంటల వ్యవధిలో కథకు సుఖాంతం ఇచ్చారు. మొత్తం ఈ వ్యవహారంలో ప్రియుడు కీలక పాత్ర పోషించినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిజామాబాద్ నగరంలోని నాగారం మూడువందల క్వార్టర్స్‌లో ఉండే ఓ మహిళ డెలివరీ కోసం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేరింది. మూడు రోజుల క్రితం పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయి ఇంటికి వెళ్లడానికి కొద్ది గంటల ముందే నవ మాసాలు మోసిన తల్లి ప్రియుడి ఒత్తిడితో కర్కషంగా మారింది. ఆ పసికందును అమ్మడానికి సిద్ధమైంది. ఓ ముఠాతో రెండు లక్షల రూపాయలకు విక్రయించడానికి ఒప్పందం చేసుకుంది. ఆమె ప్రియుడు నజీర్ మధ్యవర్తిత్వతం వహించాడు. పూలాంగ్‌కు చెందిన భార్యభర్తలు పసికందును కొనుగోలు చేశారు. అయితే రెండు లక్షలు ఇస్తామని నమ్మబలికిన ముఠా లక్ష రూపాయలు ఇచ్చి చేతులేత్తేసింది. దీంతో ఆ తల్లి ఎదురు తిరిగి జనరల్ ఆస్పత్రిలో సాగిన పసికందు అమ్మకం గుట్టును రట్టు చేసింది. నేరుగా సమీపంలోని ఒకటవ టౌన్ పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. జరిగిన తతంగాన్ని చెప్పి తన బిడ్డను తిరిగి ఇప్పించాల్సిందిగా కన్నీరుమున్నీరుగా విలపించింది. దీంతో హుటాహుటిన దిగిన పోలీసులు హైమదీబజార్‌కు చెందిన ముఠాతో పాటు పసికందును కొనుగోలు చేసిన వారిని సైతం అదుపులోకి తీసుకుంది. కొద్ది గంటలోపే కన్న తల్లి ఒడికి చేర్చారు

# ఆధారాలు ఉంటే
# 48 గంటల్లో రుజువు చేయండి..

రాజకీయ ఉనికి కోసం ప్రయత్నిస్తూ ఇతరులపై నిందలు మోపితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు..

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం..

రాజకీయ నేతల, పారిశ్రామికవేత్తల ఫోన్లు ఎక్కడ ట్యాప్ చేశారో? వారెవరో చెప్పాలి..?

ఆధారలుంటే నిరూపించాలి.. లేకపోతే న్యాయపరంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి..

గత సీఎం కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో సొంత పార్టీ ఎమ్మెల్యేలే మా ఫోన్లు ట్యాపింగ్ చేశారని ఫిర్యాదు చేసిన విషయాన్ని మర్చిపోయారా..?

ఫోన్ ట్యాపింగ్ పై నిత్యం సుద్దులు చెబుతున్న బిజెపి, కాంగ్రెస్ నేతలకు తెలియదా? కేంద్రంలో,రాష్ట్ర%శీ%లో అధికారంలో ఉన్నది మేమేనని

ట్యాపింగ్ విషయము సిట్ విచారణలో ఉందనే కనీస సోయి కూడా లేదు..

ఆధారాలు ఉంటే ప్రభుత్వానికి చెప్పొచ్చు కదా..?

నియోజకవర్గంలో జరుగుతున్న తప్పుడు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు..

ఏదో బట్ట కాల్చి మీదేసినంతమాత్రాన మేమే సత్యవంతులము అనుకోవద్దు..

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై నేతలు చేసిన ఆరోపణలు ఖండించిన మాజీ మార్కెట్ఛైర్మన్ మన్నె కవిత నారాయణ, బీఆర్ఎస్ నాయకులు..




ప్రజావినికిడి,(షాద్ నగర్):గత నాలుగు రోజుల క్రితం షాద్ నగర్ నియోజకవర్గంలోని ఓ యువ నాయకుడి ఫోన్ ట్యాపింగ్ ఆధారాలన్ని మా వద్ద ఉన్నాయని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, నిజంగానే ఆ ఆధారాలు మీ వద్ద ఉంటే 48 గంటల్లో రుజువు చేయాలని మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ,బీఆర్ఎస్ నాయకులు సవాలు విసిరారు. లేకపోతే న్యాయపరంగా ఎదుర్కొవాదానికి సిద్ధంగా ఉండాలని సమావేశం ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

షాద్ నగర్‌పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై మాట్లాడారు. నాలుగైదు రోజుల నుండి మీరు చేసిన ఆరోపణలు, ఆధారాలతో రుజువు చేస్తారని ఎదురు చూశాం,కానీ ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదు.కేవలం తమ స్వార్థ రాజకీయాల కోసం, తమ ఉనికిని కాపాడుకునేందుకు, తాము చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుకునేందుకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయలేక,ప్రజలకు సమాధానాలు చెప్పలేక అసత్య ప్రచారాలకు దిగుతూ, ఇతర నాయకులపై బురదజల్లే విధంగా ప్రవర్తించడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రభుత్వంలో ఉన్న ప్రజా ప్రతినిధులు ప్రజా సంక్షేమంపై దృష్టి సారించడం మానేసి కేవలం రాజకీయ లబ్ధి కోసం అర్థం లేని ఆరోపణలు చేయడం సరికాదని సూచించారు.గత కొన్ని రోజులుగా కొందరు నాయకులు, పలువురు తమకు ఇష్టమైన రీతిలో ఆరోపణలు చేస్తూ, కథనాలను రాస్తూ సంతోషపడుతున్న వారు ఆధారాలను ఎందుకు రుజువు చేయలేకపోతున్నారని దుయ్యబడ్డారు. ఏదైనా అవినీతికి పాల్పడిన,తప్పుడుగా కార్యక్రమాలకు పాల్పడిన చర్యలు తీసుకునేందుకు చట్టాలు,ప్రభుత్వాలు ఉన్నాయనే విషయాన్ని మర్చిపోయారని, కేవలం తప్పుడు ఆరోపణలు చేశాడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.గత ఉమ్మడి రాష్ట్ర పాలనలో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో సొంత పార్టీ ఎమ్మెల్యేలే ఫోన్ ట్యాపింగ్ చేశారని ఫిర్యాదు చేసిన విషయాన్ని కాంగ్రెస్ నేతలు మర్చిపోయారని చురకలంటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నప్పటికీ ఫోన్ టాపింగ్ వ్యవహారాన్ని ఇప్పటికి ఎందుకు తెల్చలేకపోతున్నారని, ఆధారాలు ఉంటే చర్యలు తీసుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ వ్యక్తుల వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చేందుకు కంకణం కట్టుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలను మానుకొని ప్రజల సేవలో తరించాలని సూచించారు.ఈ యొక్క సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,నాయకులు పిల్లి శేఖర్,జూపల్లి శంకర్,గుండు అశోక్, సందీప్ సింగ్,శీలం శ్రీకాంత్,రాజశేఖర్, నార్ల శ్రీనివాస్,సంజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సంక్షేమానికి దోహదపడే
# కార్యక్రమాలకు నెలవు విద్యాసంస్థలే..

విద్యార్థులలోని నాయకత్వ లక్షణాలకు వేదిక.. కౌన్సిల్ ఎన్నికలు..
కమ్మదనం గురుకుల పాఠశాలలో సజావుగా సాగిన స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు.. కమ్మదనం స్టూడెంట్ ఎన్నికల ఫలితాలు..




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పాఠశాల కౌన్సిల్ ఎన్నికలు విద్యార్థుల జీతంలో ఒక ముఖ్యమైన భాగమని,స్టూడెంట్ కౌన్సిల్ నియామకం యొక్క లక్ష్యం పాఠశాల కార్యకలాపాలు మరియు సేవా ప్రాజెక్టులను నిర్వహించడం ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి ఒక వేదికను అందించడం అని ప్రిన్సిపాల్ విద్యుల్లత అన్నారు.సోమవారం రంగారెడ్డి జిల్లా కమ్మదనం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కళాశాలలో స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు ప్రిన్సిపాల్ విద్యుల్లత ఆధ్వర్యంలో సజావుగా నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఎలక్షన్ కమిషన్ సభ్యులుగా ప్రిన్సిపాల్ విద్యుల్లత, చంద్రకళ,శిరీష ప్రవళిక రిటర్నరింగ్ అధికారులుగా వై జె సుసన్న,రూట్ అధికారిణిగా స్వప్న, రమ్య భార్గవి నాగమణిలు వ్యవహరించారు.రెండు పోలింగ్ బూతులను రెండు ఏర్పాటు చేశామన్నారు.పోలింగ్ బూతులలో విద్యార్థులు ఎంతో ఉత్సహంతో ఓటు వేసారన్నారు.స్కూల్ కెప్టెన్, వైస్ కెప్టెన్,సాంస్కృతిక కార్యదర్శి,క్రీడా కార్యదర్శి,విద్యాకార్యదర్శుల కోసం ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. 97% పోలింగ్ జరిగినట్లు ఎలక్షన్ కమిషన్ విద్యుల్లత మీడియా కు తెలిపారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ విద్యుల్లత మాట్లాడుతూ, పాఠశాల స్ఫూర్తికి మరియు సమాజ సంక్షేమానికి దోహదపడే కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు,స్టూడెంట్ కౌన్సిల్ విద్యార్థి సంఘం యొక్క స్వరం. వారు విద్యార్థుల ఆలోచనలు,ఆసక్తులు మరియు ఆందోళనలను పాఠశాల వ్యాప్తంగా ఉన్న సమాజంతో పంచుకోవడానికి సహాయపడతారు. ఎలక్షన్స్ అంటే ఏమిటీ,ఏ విధంగా ఎన్నికలు నిర్వహిస్తారో ఈరోజు నిర్వహించిన స్కూల్ కౌన్సిల్ ఎన్నికల ద్వారా విద్యార్థులకు సూచించామని జరిగిందన్నారు.ఈ కౌన్సిల్ ఎన్నికల్లో విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి తోడ్పడిన ఉపాధ్యాయ,అధ్యాపక బృందాన్ని ఎలక్షన్ కమిషన్ కమిషన్ అధికారి,ప్రిన్సిపల్ శ్రీమతి విద్యుల్లత అంతేకాకుండా ఈరోజు విజేతలను నిర్ణయించి వారికి సరైన సూచనలను గురించి పాఠశాల యొక్క భద్రతను గురించి తెలియజేస్తూ విద్యార్థులను ప్రశంసించారు.




## ప్లాస్టిక్ నిషేధిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం...
### సొంటిరెడ్డి పున్నారెడ్డి..




**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** జులై 3న అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం జరుపుకుంటారు. దీన్ని "అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డే" అని కూడా అంటారు.ఈ సందర్భంగా పున్నారెడ్డి గురువారం ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు జ్యూట్ బ్యాగులను డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగినది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ ఒక పెనుభూతం..పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలు ప్లాస్టిక్ లో మిళితమై ఉంటాయని...ఇది సమస్త మానవాళికి జీవజాతులకు ప్రమాదకరంగా మారింది. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కళ్ళు కూడా మార్కెట్ కి వెళ్లేటప్పుడు జ్యూట్ బ్యాగులు తీసుకొని వెళ్ళాలని కోరుకోవడం జరిగింది.ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పర్యావరణానికి కలిగే హాని గురించి అవగాహన కల్పించడానికి,ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని తగ్గించాలని అన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చెయ్యండి..
### ఎమ్మెల్సీ సత్యం పిలుపు..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను ఆగష్టు 19 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం లో నిర్వహిస్తున్నామని ఈ మహాసభలకు రాష్ట్రంలోని అన్ని మండలాల నుండి ఎంపిక చేసిన 1000మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని కావున రాష్ట్ర మహాసభల విజయవంతం కొరకు ప్రతి ఒక్కరు సహకరించాల్సిందిగా కోరుతూ నేడు సిపిఐ ఎమ్మెల్సీ సత్యం ఎమ్మెల్సి శంబిపూర్ రాజు ని కలవడం జరిగింది.ఈ సందర్బంగా శంబిపూర్ రాజుఎమ్మెల్సీకి శాలువాతో సత్కరించి మహాసభల విజయవంతం కోసం తన వంతుగా సహకారం అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్,జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం,మండల కార్యదర్శి స్వామి పాలాభిందలశ్రీనివాస్, సిపిఐనాయకులువి.శ్రీనివాస్, హరినాథ్,నర్సింహా రెడ్డి,యాదయ్య,జంబూ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉగ్రవాదులు అల్ ఉమ్మా సభ్యులు

## పేలుళ్ల కుట్రలకు ఉపయోగించే ఐఈడీ స్వాధీనం

### ఉగ్రవాదులకు సహకరించిన వారిపై ఆరా -కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ వెల్లడి



రాయచోటి,**జులై 3 ప్రజావినికిడి,**న్నమయ్య జిల్లా రాయచోటిలో ఉగ్రవాదుల స్థావరాల ఏర్పాటుపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. నిందితులిద్దరూ 'అల్ ఉమ్మా' ఉగ్రవాదులని తెలిపారు. దేశంలోని మూడు ప్రధాన నగరాల్లో పేలుళ్లకు కుట్ర పన్నినట్లు పేర్కొన్నారు. ఇటీవల రాయచోటిలో ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీని తమిళనాడు ఐబీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక పోలీసులు విచారణ చేపట్టారు. ఈ కేసుకు సంబంధించిన పలు వివరాలను పోలీసు అధికారులతో కలిసి డీఐజీ వెల్లడించారు. 'రాయచోటిలో నిందితులకు సహకరిస్తున్న వారిపై విచారణ చేస్తున్నాం. దాదాపు 50 ఐఈడీలు తయారు చేసే సామగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఐసిస్, అల్ ఉమ్మా ఒకే రకమైన భావజాలం కలిగి ఉంటాయి. 'అల్ ఉమ్మా' దక్షిణ భారత్‌లో అతిపెద్ద ఉగ్రవాద సంస్థ. తమిళనాడు పోలీసుల వివరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నాం. రాయచోటిలో నియామకాలు, శిక్షణ ఇచ్చినట్లు విచారణలో నిర్ధరణ కాలేదు. పేలుడు సామగ్రి ఎలా వచ్చిందనేదానిపై విచారణ చేపడుతున్నాం. ఈ కేసుపై ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. 20 ఏళ్లయినా చట్టం నుంచి తప్పించుకోరనడానికి ఇది నిదర్శనం. పేలుడు పదార్థాల గురించి ఉగ్రవాదుల కుటుంబసభ్యులకు తెలుసా? లేదా? అనేది అనుమానాస్పదంగా ఉంది. వారికి తెలిసే చేశారా? లేదా? అనేది విచారణలో తేలుతుంది. ఉగ్రవాదులు టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్. రాయచోటిలో స్థిరపడిన తర్వాత 2013లో బెంగళూరులోని మల్లేశ్వరంలో జరిగిన పేలుళ్లలో వీరి ప్రమేయం ఉంది' అని డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలతో పాటు ఫ్యూయల్ ఆయిల్ కలిపిన అమ్మోనియం నైట్రేట్, గన్ పౌడర్‌లు.. దేశంలోని మూడు ప్రధాన నగరాలు, రైల్వే నెట్‌వర్క్‌ల మ్యాప్‌లు దొరికాయని వివరించారు. ఇటీవల రాయచోటిలో ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీని ఐబీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన స్థానిక పోలీసులు.. నిందితుల కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేశారు. అబూబకర్ సిద్ధిఖీ భార్య షేక్ సైరాభాను, మహ్మద్ అలీ భార్య షేక్ షమీమ్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో వారిని కడప కేంద్ర కారాగారానికి తరలించారు.

# త్వరలో కొత్త పెన్షన్లు

## మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి

నెల్లూరు,**జులై 3 ప్రజావినికిడి,** రాజకీయాలు, కులమతాలకి అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ తమ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నెల్లూరు జిల్లాలోని చేజర్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి ఆనం పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. సూపర్ 6 హామీలను వరుసగా అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే ఎన్టీఆర్ పెన్షన్లు, దీపం పథకం, తల్లికివందనం అమలు చేశామని వెల్లడించారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయబోతున్నామని ప్రకటించారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే ఆడబిడ్డ నిధి అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉద్ఘాటించారు. ఏపీలో త్వరలో 80వేల కొత్త పెన్షన్లు ఇవ్వబోతున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రకటించారు. చేజర్లలో రూ.1.20కోట్లతో గ్రామ కొలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం సంగం బ్యారేజీ పనులని కట్ అండ్ పేస్ట్ లా చేశారని విమర్శించారు. ఇప్పుడు రూ.73 కోట్లతో సంగం బ్యారేజిపై రోడ్ నిర్మాణం చేపట్టి ముంబై హైవేకి కనెక్ట్ చేయబోతున్నామని తెలిపారు. చేజర్లలో రూ.2కోట్లతో చెన్నకేశవ స్వామి ఆలయం పున:నిర్మాణం చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# చేపల వేటలో విషాదం

## యువకుడిని లాక్కెళ్లిన భారీ చేప

అనకాపల్లి**జులై 3 ప్రజావినికిడి,**చేపల వేట విషాదం మిగిల్చింది. భారీ చేప ఒకటి యువకుడిని లాక్కెళ్లింది. దీంతో అతడి కోసం గాలించినా లాభం లేకుండా పోయింది. నసముద్రంలో చేపలవేటకు వెళ్లిన ఆ యువకుడు భారీ చేపను చేజిక్కించుకునే యత్నంలో ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి గల్లంతయ్యారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకకు చెందిన చోడపల్లి యర్రయ్య (26).. ఆయన తమ్ముడు కొర్లయ్య, వాసుపల్లి యల్లాజి, గనగళ్ల అప్పలరాజులు బుధవారం తెల్లవారుజామున సముద్రంలో చేపలవేటకు వెళ్లారు. తీరానికి దాదాపు 30 కిలోమీటర్ల దూరంలో వేట సాగిస్తుండగా.. గేలానికి సుమారు 100 కిలోల బరువుండే కొమ్ముకోనాం చేప చిక్కింది. దాన్ని యర్రయ్య తాడుతో బోటులోకి లాగే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో చేప యర్రయ్యను బలంగా నీటి లోపలికి లాక్కెళ్లిపోయింది. కళ్లముందే యర్రయ్య గల్లంతు కావడంతో కన్నీటిపర్యంతమైన ఆయన సోదరుడు కొర్లయ్య గ్రామస్థులకు సమాచారం అందించారు. గ్రామస్థులు పడవల్లో సాయంత్రం వరకు గాలించినా యువకుడి ఆచూకీ తెలియరాలేదు. దీంతో పూడిమడక గ్రామంలో విషాదం నెలకొంది. తల్లి కోదండమ్మ కన్నీరుమున్నీరుగా విలపించారు.

# జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ

## అండగా ఉంటామని హామీ



అమరావతి,**జులై 3 ప్రజావినికిడి,**
వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ మోహన్ కలిశారు. గురువారం తాడేపల్లిలోని జగన్ నివాసానికి వెళ్లిన వంశీ.. కష్ట కాలంలో తనకు అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వంశీ ఆరోగ్య స్థితి గురించి వైఎస్ జగన్ ఆరా తీశారు. ఎప్పుడూ అండగా ఉంటామని జగన్ భరోసా ఇచ్చారు. వల్లభనేని వంశీ వెంట ఆయన సతీమణి పంకజశ్రీ కూడా ఉన్నారు. వల్లభనేని వంశీపై మొత్తం 11 కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లో వంశీని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు, దాడి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు. కోర్టు రిమాండ్ విధించడంతో.. విజయవాడ సబ్ జైలులో 137 రోజులుగా రిమాండ్ ఖాదీగా ఉన్నారు. జైల్లో ఉన్న సమయంలోనే వంశీ అనారోగ్యం బారిన పడ్డారు. అన్ని కేసుల్లోనూ కోర్టులో ఊరట దక్కడంతో.. 137 రోజుల తర్వాత జైలు నుంచి బయటకు వచ్చారు. బుధవారం ఉదయం విజయవాడ జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి బయటకు రాగానే వంశీని చూసి ఆయన సతీమణి పంకజశ్రీ ఎమోషనల్ అయ్యారు.

# భారత రక్షణ రంగం బలోపేతం దిశగా కీలక ముందడుగు

### రూ. 1.05 లక్షల కోట్ల విలువైన సైనిక పరికరాల కొనుగోలుకు ఆమోదం



**జులై 3 ప్రజావినికిడి,**
భారత రక్షణ రంగంలో స్వదేశీ పరిజ్ఞానాన్ని ప్రోత్సహించే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో భారీ ముందడుగు వేసింది. సుమారు రూ. 1.05 లక్షల కోట్ల విలువైన సైనిక పరికరాలు, ఆయుధ వ్యవస్థల కొనుగోలుకు రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్ అధ్యక్షతన ఉన్న రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) గురువారం ఆమోదం తెలిపింది. ఈ కొనుగోళ్లన్నీ పూర్తిగా దేశీయ కంపెనీల నుంచే చేపట్టనుండటం 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి పెద్ద ఊతంగా నిలవనుంది. ఈ సమావేశంలో త్రివిధ దళాల అవసరాల కోసం క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలు (ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్స్), ఆర్మర్డ్ రికవరీ వాహనాలు, ఇంటిగ్రేటెడ్ కామన్ ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటి 10 కీలక ప్రతిపాదనలకు 'అవసర ఆమోదం' లభించింది. వీటితో పాటు నౌకాదళం కోసం మైన్ కౌంటర్ మెజర్ వెస్సెల్స్, సూపర్ ర్యాపిడ్ గన్ మౌంట్ వంటి అత్యాధునిక పరికరాలను కూడా సేకరించనున్నారు. ఈ కొత్త ఆయుధాలు, వ్యవస్థల చేరికతో త్రివిధ దళాల కార్యాచరణ సామర్థ్యం మరింత పటిష్ఠం కానుందని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇటీవల కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సదస్సులో మాట్లాడిన రాజ్?నాథ్ సింగ్, దేశీయ రక్షణ ఉత్పత్తులు రికార్డు స్థాయికి చేరాయని తెలిపారు. "పదేళ్ల క్రితం కేవలం రూ. 43,000 కోట్లుగా ఉన్న మన రక్షణ ఉత్పత్తి, ఇప్పుడు రూ. 1.46 లక్షల కోట్లను దాటింది. అదే విధంగా, రూ. 600-700 కోట్లుగా ఉన్న మన రక్షణ ఎగుమతులు నేడు రూ. 24,000 కోట్ల రికార్డును అధిగమించాయి" అని ఆయన వివరించారు. దేశ భద్రతకు, శ్రేయస్సుకు 'మేక్ ఇన్ ఇండియా' విధానం అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రయాణంలో 16,000కు పైగా ఎంఎస్‌ఎంఈలు భాగస్వాములై లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని మంత్రి తెలిపారు.

### సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు మరింత సులువు

# ముందస్తు చెల్లింపు జరిమానాలకు ఆర్‌బిఐ బ్రేక్




ముంబై**జులై 3 ప్రజావినికిడి,**
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు అందుబాటులో ఉండేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో జనవరి 1, 2026 నుంచి కొత్తగా ఇచ్చే లేదా పునరుద్ధరించే ఫ్లోటింగ్ రేట్ రుణాలపై బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు ముందస్తు చెల్లింపు జరిమానాలు విధించకూడదని ఆర్‌బీఐ తెలిపింది. ఈ నిర్ణయం ఎంఎస్ఇలకు ఆర్థిక సౌలభ్యాన్ని, స్వేచ్ఛను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నిర్ణయాన్ని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ మైక్రో అండ్ స్మాల్ / మీడియం ఎంటర్‌ప్రైజెస్ స్వాగతించింది. ఈ విధానం గతంలో రిటైల్ రుణాలపై ముందస్తు చెల్లింపు జరిమానాలను నిషేధించిన ఆర్‌బీఐ ఆదేశానికి అనుగుణంగా ఉంది. రుణ గ్రహీతల హక్కులను కాపాడడం, రుణ మార్కెట్‌లో ఆర్థిక చేరికను ప్రోత్సహించడం పట్ల ఆర్‌బీఐ తన నిబద్ధతను మరోసారి గుర్తు చేసింది. ఈ నిర్ణయం ఓ÷ూఇలకు మరింత సౌలభ్యం, ఆర్థిక స్వేచ్ఛను అందిస్తుందని, దీనివల్ల వ్యాపారులు తమ ఆర్థిక అవసరాలకు అనుగుణంగా మెరుగైన రుణ ఆప్షన్లను ఎంచుకుంటారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆర్‌బీఐ తన నోటిఫికేషన్‌లో సూక్ష్మ, చిన్న వ్యాపారాలకు సౌకర్యవంతమైన రుణ సౌలభ్యం చాలా ముఖ్యమని పేర్కొంది. బ్యాంకులు, ఔఃఈఅలు అనుసరిస్తున్న పద్ధతులను తమ పర్యవేక్షణ సమీక్షల్లో గుర్తించినట్లు తెలిపింది. ప్రధానంగా ముందస్తు చెల్లింపు జరిమానాలు రుణగ్రహీతలకు అసౌకర్యాన్ని కలిగించడమే కాక, ఒప్పంద వివాదాలకు కూడా దారితీస్తున్నాయని వెల్లడించింది. కొన్ని బ్యాంకులు, ఔఃఈఅలు రుణ ఒప్పందాల్లో పరిమితి కలిగించే నిబంధనలు చేర్చి, రుణ గ్రహీతలకు తక్కువ వడ్డీ రేట్లు లేదా మెరుగైన సేవల కోసం ఇతర రుణదాతల వైపు మళ్లకుండా అడ్డుకుంటున్నాయని ఆర్‌బీఐ బుధవారం రాత్రి జారీ చేసిన నోటిఫికేషన్‌లో తెలిపింది. ఇలాంటి పద్ధతులు రుణ గ్రహీతల ఎంపిక స్వేచ్ఛను, మార్కెట్‌లో ఆరోగ్యకరమైన పోటీని దెబ్బతీస్తాయని హెచ్చరించింది. ఈ ఆంక్షల నుంచి కొన్ని రకాల రుణదాతలకు మినహాయింపు ఇచ్చారు. స్మాల్ ÷నాన్స్ బ్యాంకులు, రీజినల్ రూరల్ బ్యాంకులు, టైర్3 ప్రైమరీ (అర్బన్) కో ఆపరేటివ్ బ్యాంకులు, రాష్ట్ర, కేంద్ర కో-ఆపరేటివ్ బ్యాంకులు, మిడిల్ లేయర్ ఔఃఈఅలు ఉన్నాయి. దీంతోపాటు ఇప్పటికే రూ.50 లక్షల వరకు రుణాలపై ముందస్తు చెల్లింపు జరిమానాలు విధించకుండా నిషేధించబడ్డాయి. క్యాష్ క్రెడిట్ లేదా ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాల విషయంలో రుణ గ్రహీత ఒప్పందంలో నిర్దేశిరచిన వ్యవధిలో సౌకర్యాన్ని పునరుద్ధరించ కూడదని బ్యాంకుకు ముందస్తు సమాచారం ఇస్తే, సౌకర్యం గడువు తేదీన రద్దు అయితే, ముందస్తు చెల్లింపు జరిమానాలు వర్తించవని నోటిఫికేషన్ స్పష్టం చేసింది.

# గేమ్‌చేంజర్‌గా డిజిటల్ నెర్వ్ సెంటర్

## కుప్పంలో టాటా డిజిటల్ నెర్వ్ సెంటరును ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- టాటా సంస్థ సహకారంతో రాష్ట్రంలోనే తొలి నెర్వ్ సెంటర్ ఏర్పాటు
- ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్, నిరంతర పర్యవేక్షణ
- ఆస్పత్రులు, పీహెచ్‌సీలు, హెల్త్ సెంటర్ల అనుసంధానం
- వర్చువల్ విధానంలోనూ వైద్య నిపుణుల సలహాలు, సూచనలు
- దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా సేవలు విస్తరించాలని ప్రభుత్వ ప్రణాళిక





**జులై 3 ప్రజావినికిడి,**
ఏపీలో ప్రజారోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి డిజిటల్ నెర్వ్ సెంటర్ ను ప్రారంభించారు. ప్రముఖ సంస్థ టాటా సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం, ప్రజల ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ రూపంలో భద్రపరిచి, వైద్య సేవలను మరింత సులభతరం చేయనుంది. ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా కుప్పం ఏరియా ఆస్పత్రితో పాటు 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), 92 గ్రామ ఆరోగ్య కేంద్రాలను అనుసంధానించారు. దీనివల్ల ప్రతి వ్యక్తి ఆరోగ్య రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచడమే కాకుండా వారి ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించేందుకు వీలు కలుగుతుంది. సకాలంలో వ్యాధి నిర్ధారణ, స్పెషలిస్ట్ వైద్యుల అపాయింట్‌మెంట్‌లు, వ్యక్తిగత కౌన్సెలింగ్ వంటి సేవలను ఈ కేంద్రం అందిస్తుంది. అలాగే అవసరమైన సందర్భాల్లో రోగులకు వర్చువల్ విధానంలోనే వైద్య నిపుణులతో మాట్లాడించి చికిత్స అందించే సౌకర్యం కూడా ఉంది. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలను, ప్రైవేటు ఆస్పత్రులను కూడా ఈ నెర్వ్ సెంటర్ ద్వారా అనుసంధానించుకునే అవకాశం కల్పించారు. స్క్రీనింగ్ టెస్టుల నుంచి చికిత్స అనంతర ఫాలో-అప్‌ల వరకు అన్ని సేవలు ఒకేచోట లభిస్తాయి. ప్రస్తుతం మొదటి దశలో కుప్పంలో ప్రారంభమైన ఈ సేవలను, రెండో దశలో చిత్తూరు జిల్లా అంతటికీ, మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ కార్యక్రమంతో ప్రజారోగ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు.

# గిల్ డబుల్ సెంచరీ

## బద్దలైన అనేక రికార్డులు 311 బంతుల్లో ద్విశతకం పూర్తి
## భారీ స్కోర్ దిశగా భారత్.. 6 వికెట్ల నష్టానికి 515 పరుగులు



ఇంగ్లాండ్ తో జరుగుతున్న రెండో టెస్టులో శుభమన్ గిల్ డబుల్ సెంచరీ చేశారు. ఎడ్జ్‌బాస్టన్‌లో తన మొదటి టెస్ట్ డబుల్ సెంచరీ సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను అనేక రికార్డులను నెలకొల్పాడు. శుభమన్ గిల్ 311 బంతుల్లో డబుల్ సెంచరీ పూర్తి చేశారు. 21 ఫోర్లు మరియు 2 సిక్సర్లతో ఈ స్కోరును సాధించాడు. సంయమనంతో కూడిన ఇన్నింగ్స్‌తో భారత స్కోరు పెంచుకుంటూ వెళ్లారు. గిల్ ఇంగ్లాండ్‌లో టెస్ట్ డబుల్ సెంచరీ సాధించిన మొదటి భారత కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు, ఇది ఒక అరుదైన రికార్డు. వరుసగా ఇంగ్లాండ్‌పై ధర్మశాల (2024), హెడింగ్లీ, ఎడ్జ్‌బాస్టన్ (2025)లో సెంచరీలు సాధించాడు. ఇది ఇంగ్లాండ్‌పై వరుసగా మూడు టెస్ట్‌లలో సెంచరీలు సాధించిన ఐదవ సందర్భంగా నమోదైంది. ఇంతకు ముందు మొహమ్మద్ అజహరుద్దీన్, దిలీప్ వెంగ్సర్కర్, రాహుల్ ద్రవిడ్ ఈ ఫీట్ సాధించారు. ఈ డబుల్ సెంచరీతో, గిల్ 25 ఏళ్లలోపు ఏడు టెస్ట్ సెంచరీలతో వీరేంద్ర సెహ్వాగ్ , రవి శాస్త్రీలతో పాటు రెండో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ (19 సెంచరీలు) అగ్రస్థానంలో ఉన్నారు. గిల్ తన కెప్టెన్సీలో మొదటి రెండు టెస్ట్ మ్యాచ్‌లలో (హెడింగ్లీ ,ఎడ్జ్‌బాస్టన్) సెంచరీలు సాధించాడు, విజయ్ హజారే (1951%-%52) , మొహమ్మద్ అజహరుద్దీన్ (1990) తర్వాత ఇంగ్లాండ్‌పై వరుస టెస్ట్ సెంచరీలు సాధించిన మూడవ భారత కెప్టెన్‌గా నిలిచారు. గిల్ ఎడ్జ్‌బాస్టన్‌లో టెస్ట్ సెంచరీ (డబుల్ సెంచరీ) సాధించిన రెండవ భారత కెప్టెన్‌గా నమోదయ్యాడు, ఇంతకు ముందు విరాట్ కోహ్లీ 2018లో ఈ ఫీట్ సాధించాడు. శుభమన్ గిల్ ఇప్పటికే వన్డేల్లో డబుల్ సెంచరీ చేశారు. 2023లో హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో న్యూజీలాండ్‌పై జరిగిన మొదటి %ాణX% మ్యాచ్‌లో 208 పరుగులు (149 బంతులు, 19 ఫోర్లు, 9 సిక్సర్లు) చేశారు. పురుషుల %ాణX% క్రికెట్‌లో డబుల్ సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడిగా నిలిపింది. ఈ రికార్డు గతంలో ఇషాన్ కిషన్ (24 సంవత్సరాల 145 రోజులు, 2022లో బంగ్లాదేశ్‌పై 210) పేరిట ఉంది. పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. సెనా దేశాల్లో డబుల్ సెంచరీ సాధించిన తొలి ఆసియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. 2011లో లార్డ్స్ వేదికగా శ్రీలంక కెప్టెన్‌గా తిలకరత్న దిల్షాన్ 193 పరుగులు చేశాడు. ఇదే ఇప్పటి వరకు ఆసియా కెప్టెన్ అత్యధిక స్కోర్. ఇంగ్లండ్‌పై డబుల్ సెంచరీ సాధించిన తొలి భారత కెప్టెన్‌గానూ చరిత్రకెక్కాడు. ఇంగ్లండ్ గడ్డపై డబుల్ సెంచరీ బాదిన తొలి పర్యాటక జట్టు కెప్టెన్‌గా కూడా నిలిచాడు. భారత కెప్టెన్‌గా డబుల్ సెంచరీ బాదిన రెండో పిన్నవయస్కుడిగా కూడా గిల్ నిలిచాడు. గిల్ కన్నా ముందు మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ(23 ఏళ్ల 39 రోజుల వయసులో) ఈ ఫీట్ సాధించాడు. పటౌడీ ఇంగ్లండ్‌తో ఢిల్లీ వేదికగా 1964లో జరిగిన మ్యాచ్‌లో డబుల్ సెంచరీ సాధించాడు. సచిన్ టెండూల్కర్(26 ఏళ్ల 189 రోజులు), విరాట్ కోహ్లీ(27 ఏళ్ల 260 రోజులు) గిల్ తర్వాతి స్థానాల్లో నిలిచారు.

## పాకిస్థాన్ జట్టు భారత్‌కు రావొచ్చు

### భారత క్రీడా మంత్రిత్వ శాఖ వెల్లడి



2025 ఆసియా హాకీ టోర్నమెంట్‌కు భారత్ ఆతిథ్యమివ్వనుంది. ఈ టోర్నమెంట్‌లో ఆగస్టు 27న ప్రారంభమై సెప్టెంబర్ 7న ముగుస్తుంది. భారత్‌లోని బిహార్‌లో ఈ పోటీలు జరగనున్నాయి. అయితే ఇటీవల భారత్– పాకిస్థాన్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్ హాకీ జట్టు ఇక్కడికి రావడంపై కొద్దిరోజులుగా సందిగ్ధత నెలకొంది. దీనిపై భారత క్రీడా మంత్రిత్వ శాఖ గురువారం కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్ పాల్గొనడంపై భారత్‌కు ఎలాంటి అభ్యంతరం లేదని తాజాగా పేర్కొంది. ఈ విషయంలో పాకిస్థాన్ హాకీ జట్టు భారత్‌కు రావడంపై షరతులు లేవని తెలిపింది. 'భారత్‌లో ఏ టోర్నమెంట్‌లోనైనా ఆడేందుకు ఏ జట్టుకు కూడా మేం వ్యతిరేకం కాదు. కానీ, ద్వైపాక్షిక సిరీస్‌ల్లో మాత్రం మా వైఖరి వేరుగా ఉంటుంది' అని క్రీడా మంత్రిత్వశాఖ అధికారి ఒకరు మీడియాతో చెప్పారు. కాగా ఈ టోర్నమెంట్‌కు సంబంధించిన షెడ్యూల్ ఇంకా రిలీజ్ కావాల్సి ఉంది.

## చరిత్ర సృష్టించిన రవీంద్ర జడేజా



రవీంద్ర జడేజా చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) చరిత్రలో 100 వికెట్లతో పాటు 2000 పరుగులు చేసిన ఏకైక ఆటగాడిగా రవీంద్ర జడేజా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్–సచిన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో హాఫ్ సెంచరీ చేయడం ద్వారా జడేజా ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో జడేజా తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. 137 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 89 పరుగులు చేశాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి 6వ వికెట్‌కు 203 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. ఈ క్రమంలో డబ్ల్యూటీసీలో 2000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. 2021లో డబ్ల్యూటీసీ ప్రారంభమవ్వగా..ఇప్పటి వరకు 41 మ్యాచ్‌లు ఆడిన జడేజా 25.92 సగటుతో 132 వికెట్లు తీయడంతో పాటు 2000 ప్లస్ రన్స్ చేశాడు. మరే ఆటగాడు కూడా ఈ ఫీట్ సాధించలేదు. డబ్ల్యూటీసీలో జడేజా ఇప్పటి వరకు మూడు సెంచరీలు చేశాడు. బౌలింగ్‌లో ఆరు సార్లు 5–వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్‌లో సెంచరీ దిశగా సాగిన జడేజాను జోష్ టంగ్ షార్ట్ పిచ్ డెలివరీతో కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. 310/5 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్ లంచ్ బ్రేక్ సమయానికి 6 వికెట్లకు 419 పరుగులు చేసింది. క్రీజులో శుభ్‌మన్ గిల్(168 బ్యాటింగ్)తో పాటు వాషింగ్టన్ సుందర్(1 బ్యాటింగ్) ఉన్నారు. తొలి సెషన్‌లో భారత్ 25 ఓవర్లు ఆడి ఒకే ఒక్క వికెట్ కోల్పోయి 109 పరుగులు చేసింది.

........

## కార్ల్‌సన్‌కు గుకేష్ షాక్

జాగ్రెబ్ (క్రొయేషియా): వరల్డ్ చాంపియన్ గుకేష్..ప్రపంచ నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌కు గట్టి షాకిచ్చాడు. గ్రాండ్ చెస్ టూర్‌లో భాగంగా జగ్రెబ్ అంచె సూపర్ యునైటెడ్ ర్యాపిడ్, బ్లిట్జ్ చెస్ టోర్నీలో గురువారం జరిగిన ఆరో రౌండ్‌లో కార్ల్‌సన్‌ను గుకేష్ చిత్తు చేశాడు. దాంతో టోర్నీలో ఆరు రౌండ్లు ముగిసేసరికి గుకేష్ మొత్తం పది పాయింట్లతో అగ్రస్థానానికి దూసుకొచ్చాడు.






## క్వార్టర్స్‌లో శ్రీకాంత్

భారత షట్లర్ కిడాంబి శ్రీకాంత్ కాల్గెరీలో జరుగుతున్న కెనడా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో క్వార్టర్‌ఫైనల్‌కు దూసుకెళ్లాడు. సింగిల్స్ ప్రీక్వార్టర్స్‌లో శ్రీకాంత్ 21–19, 21–12తో వాంగ్ పొ వీ (చైనీస్ తైపీ)ని ఓడించాడు.



## లైవ్ మ్యాచ్‌లో పాము

శ్రీలంక క్రికెట్ జట్టు బుధవారం జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌లో బంగ్లాదేశ్ జట్టును 77 పరుగుల తేడాతో ఓడించింది. ఆర్ ప్రేమదాస స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో మైదానంలోకి సుమారు 6 అడుగుల పొడవున్న పాము దూసుకురావడంతో కలకలం రేగింది. ఈ సమయంలో ఆటగాళ్లు మైదానంలో ఆడుతున్నారు. ఈ క్రమంలో పామును చూసి అందరూ ఆగిపోయారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. శ్రీలంక జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. పేలవమైన ఆరంభం తర్వాత కుశాల్ మెండిస్ (45) మంచి ఇన్నింగ్స్ ఆడగా.. కెప్టెన్ చరిత్ అసలంక అద్భుతమైన సెంచరీ సాధించాడు. అసలంక 106 పరుగుల ఇన్నింగ్స్‌లో 4 సిక్సర్లు, 6 ఫోర్లు కొట్టాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆతిథ్య జట్టు 244 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ మూడో ఓవర్ సందర్భంగా ఈ పాము మైదానంలోకి ప్రవేశించింది. దీనిని కెమెరాలో బంధించారు. మైదానంలో పాకుతూ వస్తున్న ఈ పాము పిచ్ వైపు వేగంగా కదిలింది. దీంతో మ్యాచ్‌ను కొంతసేపు నిలిపివేయాల్సి వచ్చింది. ఇంతకు ముందు కూడా శ్రీలంకలో ఈ తరహా పాము మైదానంలోకి ప్రవేశించింది. కొన్ని రోజుల క్రితం ఒక మ్యాచ్ సందర్భంగా పామును పట్టుకున్న స్నేక్ క్యాచర్ కూడా కెమెరాకు చిక్కాడు. 245 పరుగుల లక్ష్యఛేదనకు దిగిన బంగ్లాదేశ్ జట్టుకు మంచి ఆరంభం లభించింది. తంజీద్ హసన్(62), నజ్ముల్ హుస్సేన్ శాంటో(23) నిలకడైన ఇన్నింగ్స్‌తో బంగ్లాదేశ్ ఒక వికెట్ నష్టానికి 100 పరుగులు చేసింది. కానీ నజ్ముల్ రనౌట్ అయిన తర్వాత మొత్తం జట్టు కుప్పకూలింది. 100 పరుగులకు కేవలం ఒక వికెట్ కోల్పోగా.. అది 125/9గా మారింది. చివరికి అలీ కొంతసేపు పోరాడి అర్ధ సెంచరీ(51) సాధించినా అది సరిపోలేదు. శ్రీలంక క్రికెట్ జట్టు మొదటి వన్డేను 77 పరుగుల తేడాతో గెలుచుకుంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండో వన్డే శనివారం, జూలై 5న జరగనుంది. సిరీస్‌లో చివరి మ్యాచ్ జూలై 8న ఉంటుంది.

# ‘ఆంధీ వచ్చేసింది’

## గూస్‌బంప్స్ తెప్పిస్తున్న ‘హరి హర వీరమల్లు’ ట్రైలర్..



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ‘హరి హర వీరమల్లు’ సినిమా ట్రైలర్ విడుదలైంది. మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన వీరమల్లు అనే యోధుడి పాత్రలో పవన్ పవర్‌ఫుల్‌గా కనిపించారు. ట్రైలర్‌లోని భారీ యాక్షన్ సన్నివేశాలు, పవర్‌ఫుల్ డైలాగ్స్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేశాయి. ఈ చిత్రంలో సనాతన ధర్మాన్ని కాపాడే వీరుడిగా, కోహినూర్ వజ్రాన్ని దక్కించుకోవడానికి మొఘలులను ఢీకొట్టే వీరమల్లుగా పవర్‌స్టార్ కనిపించనున్నారు. క్రూరమైన మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు పాత్రలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ భయంకరంగా కనిపిస్తున్నారు. పవన్, బాబీల మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని ట్రైలర్‌ను బట్టి అర్థమవుతోంది. ముఖ్యంగా “ఆంధీ వచ్చేసింది” అనే డైలాగ్ అభిమానులకు గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. పవన్ రాజకీయ ప్రస్థానాన్ని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలను ఈ డైలాగ్ గుర్తుచేస్తోంది. అలాగే “అందరూ నేను రావాలని దేవుడిని ప్రార్థిస్తారు.. కానీ మీరు మాత్రం నేను రాకూడదని కోరుకుంటున్నారు” అనే సంభాషణ కూడా ఆయన ప్రస్తుత ఇమేజ్‌కు సరిగ్గా సరిపోయిందనే చెప్పాలి.

క్రిష్, జ్యోతి కృష్ణ ఈ చారిత్రక కథను భారీ హంగులతో తెరకెక్కించారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి అందించిన నేపథ్య సంగీతం సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లింది. పవన్ సరసన నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఏ. దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 24న ప్రపంచవ్యాప్తంగా

# ఆకట్టుకుంటున్న

## ‘రామాయణ’ ఫస్ట్ గ్లింప్స్

- రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి
- దర్శకత్వం వహిస్తున్న నితీశ్ తివారీ
- మూడు నిమిషాల నిడివితో వచ్చిన ప్రత్యేక వీడియో
- సినిమాలోని కీలక పాత్రలను పరిచయం చేసిన చిత్రబృందం



భారతీయ సినీ పరిశ్రమలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ‘రామాయణ’ సినిమా నుంచి ఓ కీలక అప్డేట్ వచ్చింది. బాలీవుడ్ స్టార్ రణ్‌బీర్ కపూర్ రాముడిగా, ప్రముఖ నటి సాయి పల్లవి సీతగా నటిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం నుంచి తాజాగా ఓ ప్రత్యేక గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. మూడు నిమిషాల నిడివి ఉన్న ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బాలీవుడ్ దర్శకుడు నితీశ్ తివారీ ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. రామాయణ గాథ ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మొదటి నుంచీ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ అంచనాలకు మరింత ఊతమిస్తూ, సినిమాలోని ప్రధాన పాత్రలను పరిచయం చేసే ఉద్దేశంతో ఈ తొలి వీడియోను విడుదల చేశారు. ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీత దేవిగా సాయి పల్లవి లుక్స్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

భారీ తారాగణం, అత్యున్నత సాంకేతిక విలువలతో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి. ఈ గ్లింప్స్ విడుదలతో సినిమా ప్రమోషన్లు అధికారికంగా మొదలైనట్టేనని సినీ వర్గాలు భావిస్తున్నాయి.




## మధ్యతరగతి కుటుంబం నేపథ్యంలో..

సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వినాద్రి, బేబీ నేహా శ్రీ సమర్పణలో సెవెన్ హిల్స్ సతీష్ నిర్మాతగా నవీన్ కుమార్ దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సోలో బాయ్. బిగ్ బాస్ సీజన్ 7 ఫేమ్ గౌతం కృష్ణ హీరోగా రమ్య పసుపులేటి, శ్వేత అవస్తి హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి జుడా సంధ్య సంగీతాన్ని అందించారు. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ కు వివి వినాయక్ ముఖ్య అతిథిగా రఘు కుంచే, కేఎల్ దామోదర్ ప్రసాద్, ప్రసన్నకుమార్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివి వినాయక్ మాట్లాడుతూ “ఈ చిత్రంలో నటించిన గౌతమ్ కృష్ణకు మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా మంచి విజయం సాధించి సతీష్ ప్రయాణానికి తోడ్పడాలని కోరుకుంటున్నాను”అని అన్నారు. నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్ మాట్లాడుతూ “ఈ సినిమా గౌతం సినీ కెరీర్‌లో ఒక మంచి మైల్ స్టోన్ కావాలని కోరుకుంటున్నాను. ఈ సోలో బాయ్ చిత్రం ప్రేక్షకులందరికీ నచ్చుతుంది”అని పేర్కొన్నారు. దర్శకుడు నవీన్ కుమార్ మాట్లాడుతూ%ా% “ఈ సినిమాలో గౌతమ్ కృష్ణ ఎంతో అద్భుతంగా నటించారు. అలాగే ఇద్దరు హీరోయిన్లు తమ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటారు” అని తెలిపారు. హీరో గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ “మధ్యతరగతి కుటుంబంలో ఉండే ఎన్నో విషయాలు ఈ సినిమాలో ఉండబోతున్నాయి. దర్శకుడు నవీన్ కుమార్ ఈ సినిమాను మంచి అవుట్‌పుట్‌తో రూపొందించాడు”అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్లు శ్వేత అవస్తి, రమ్య పసుపులేటి, అనిత చౌదరి, ఆట సందీప్, లిరిసిస్ట్ పూర్ణచారి పాల్గొన్నారు.

## అందరూ లీలగానే...అందుకే అవకాశాలు వదిలేసా!

కాంతార%-%తో వెలుగులోకి వచ్చిన కన్నడ బ్యూటీ సప్తమీగౌడ గురించి పరిచయం అవసరం లేదు. తొలి సినిమాలో నేచురల్ బ్యూటీతో అలరించింది. లంగావోణీ దుస్తుల్లో క్రేజీ బ్యూటీగా పాపులర్ అయింది. ‘కాంతార’ పాత్రలోనూ కాస్త బోల్డ్‌నెస్ హైలైట్ అయింది. సహజంగా బోల్డ్ సన్నివేశాల్లో సౌత్ నటులు కనిపించడం చాలా అరుదు. సీన్ డిమాండ్ చేస్తే తప్ప అలాంటి ఛాన్స్ తీసుకోరు. ఆ రకంగా సప్తమీ గౌడ హైలైట్ అయింది. కాంతార హిట్ తర్వాత బాలీవుడ్..టాలీవుడ్ లో ఛాన్స్ లందు కుంది. ప్రస్తుతం తెలుగులో నితిన్ హీరోగా నటించిన తమ్ముడులో నటించింది. ఇదే అమ్మడికి తొలి తెలుగు సినిమా. ఈ సినిమా సహా బాలీవుడ్ లో థామా%లో నటిస్తోంది. ఇవిగాక కన్నడ సహా ఇతర పరిశ్రమాలో చాలా అవకాశాలు వదులుకున్నట్లు సప్తమీగౌడ రివీల్ చేసింది. కాంతార సక్సెస్ తర్వాత చాలా సినిమాల్లో హీరోయిన్ పాత్రలు వచ్చాయంది. కానీ అవన్నీ కూడా కాంతార తరహా పాత్రలనే పోలి ఉన్నాయని..ఆ కారణంగానే వదులుకున్నట్లు తెలిపింది. ఒకసారి చేసిన పాత్రను మళ్లీ చేయడం వలన ఉపయోగం ఏంటి? మహా అయితే పారితోషికం అందుకుంటాం. అంతకు మించి ఆ సినిమా ద్వారా తనకు వచ్చే గుర్తింపు అంటూ ఏదీ ఉండదని అభిప్రాయపడింది. సరిగ్గా అదే సమయంలో తమ్ముడు కథ తన వద్దకు రావడం..పాత్ర డిఫరెంట్ గా ఉండటంతో వెంటనే అంగీకరించినట్లు తెలిపింది. పాత్రకు సరిపోతానా? లేదా? అని లుక్ టెస్ట్ నిర్వహించి ఎంపిక చేసారు. నన్ను తప్ప మరో నటిని వాళ్లు కూడా చూడలేదు. ఈ పాత్ర కోసం గుర్రపు స్వారి నేర్చుకోవాలన్నారు. మొదట కాస్త భయమేసినా ధైర్యంగా నేర్చుకున్నానునని తెలిపింది. అలాగే %-%పుష్ప%-% సినిమలో రష్మికా మందన్నా పోషించిన శ్రీవల్లి లాంటి పాత్ర పోషించాలని ఉందంది. విభిన్నమైన పాత్రలు చేయడానికి ఏమాత్రం వెనకడుగు వేయనని తెలిపింది.



## హాలివుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ 2026కి ఎంపికైన దీపిక పదుకొణె



ప్రముఖ నటి దీపికా పదుకొణెకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. ఆమె హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ 2026కు ఎంపికయ్యారు. ఈ మేరకు హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. మోషన్ పిక్చర్స్ విభాగంలో ఆమె ఈ ఘనతను సొంతం చేసుకున్నారు. ఈ గౌరవం దక్కించుకున్న తొలి భారతీయ నటి దీపిక కావడం విశేషం. హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ విడుదల చేసిన జాబితాలో డెమి మూర్, రాచెల్ మెక్ ఆడమ్స్, ఎమిలీ బ్లంట్ వంటి హాలీవుడ్ తారలతో పాటు దీపిక పేరు కూడా ఉండటంతో అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ 2026కు 35 మంది ప్రతిభావంతులను ఎంపిక చేసినట్లు ఛాంబర్ ప్రకటించింది. కాగా, దీపికా పదుకొణె 2006లో సినీ పరిశ్రమలోకి ప్రవేశించగా, 2017లో రిటర్న్ ఆఫ్ గ్జాండర్ కేజ్‌తో హాలీవుడ్ తెరపై మెరిశారు. ప్రస్తుతం అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కలయికలో రానున్న బహుభాషా చిత్రంలో దీపిక నటిస్తున్నారు. దీని తర్వాత కల్కి 2898 ఏడీ సీక్వెల్‌లోనూ నటించనున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613